ప్రారంభోత్సవాల హంగామా..
వాహనదారుల ఇబ్బందులు


గాంధీ విగ్రహం వెనుక వైపు ట్రాఫిక్‌జాం


రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో దుకాణాల ప్రారంభోత్సవం ఏమో కానీ వాహనదారులకు నరకం చూపిస్తున్నారు. ప్రమాదకరంగా స్వాగత తోరణాలు, అడ్డదిడ్డంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. బుధవారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో బట్టల దుకాణం ప్రారంభోత్సవానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, సెలబ్రిటీలను దృష్టిలో పెట్టుకొని జాతీయ రహదారితో పాటు రోడ్డు నంబర్-1 సెంట్రల్ మీడియం అంతా ప్రకటనలతో నింపేశారు. ఇక ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆ మార్గంలో వాహనదారులు నరకయాతన అనుభవించారు. గాంధీ విగ్రహం వెనుక ట్రాఫిక్ జాంతో పాటు నాలుగో ఫేజ్, ఎస్ఎస్ఎల్ మాల్, టెంపుల్ బస్టాపు పరిసర ప్రాంతాల నుంచి రోడ్డు నంబర్-1 మీదుగా రాకపోకలు సాగించిన వారికి చుక్కలు కనిపించాయి. ప్రమాదకరంగా ఉన్న ప్రకటనలు అలా ఉంచితే వాహనదారులకు ప్రత్యామ్నాయం చూపాల్సిన ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. జీహెచ్ఎంసీ, పోలీసుల మధ్య సమన్వయం లేకపోవడంతో సెలబ్రిటీలు వచ్చిన ప్రతీసారి స్థానికులతో పాటు ఆ రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


జేఎన్టీయూలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉద్యోగులు


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం రోడ్డు హనుమాన్ ఆలయం వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


పీపుల్స్ ప్లాజాకు తరలివెళ్లున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, మహిళలు

వైభవంగా బతుకమ్మ సంబరాలు


బతుకమ్మతో యువతి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉద్యోగులకు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపస్‌లోని నెహ్రూ విగ్రహం వద్ద బతుకమ్మలతో విద్యార్థినులు, ఉద్యోగులు ఆడిపాడారు. బతుకమ్మ వేడుకలను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సైదానాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఆచార్యులు పర్యవేక్షించారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజా వద్ద బుధవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు డివిజన్ బీఆర్ఎస్ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో మహిళలతో మహిళలు వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, హరినాథ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లిలో చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మహిళ


మహిళా భవనాన్ని ప్రారంభించిన అనంతరం స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

నా వల్లే నియోజకవర్గ అభివృద్ధి: ఎమ్మెల్యే మాధవరం

బాలానగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆడపడుచులకు పెద్దపీట వేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఉదయం బాలానగర్ డివిజన్ దిల్‌కుష్‌నగర్ బస్తీ దవాఖానాపై ఏర్పాటు చేసిన మహిళా మండలి భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొంత మంది ప్యారాచూట్ నాయకులు వచ్చి అది చేస్తాం ఇది చేస్తామని చెప్పినా నియోజకవర్గ ప్రజలు నమ్మరన్నారు. నియోజకవర్గానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారని, అయినప్పటికీ అభివృదిద్ధ మాత్రం తన వల్లే జరిగిందన్నారు. కార్యక్రమంలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అల్లాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం బుధవారం ప్రారంభించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో అల్లాపూర్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరారెడ్డి, జావీదుద్దీన్, వాజిద్, గణేష్, మోహియుద్దీన్, యుగంధర్, రవి, సిరాజ్, గౌస్, మౌలా అలీ, యోగిరాజ్ స్వామి పాల్గొన్నారు.


హార్ట్‌ఫుల్ నెస్ ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య తదితరులు

విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఇతర విషయాల్లోనూ మానసిక ఒత్తిడి దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య సూచించారు. మూడు రోజుల పాటు జరిగిన హార్ట్ ఫుల్ నెస్ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రతిరోజూ ధ్యానం చేయాల్సిన అవసరాన్ని విపులంగా వివరించారు. యోగా, వాకింగ్‌పై దృష్టిసారిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.


డివైడర్ పనుల్లో వేగం పెంచాలని సూచిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ ఎన్ఆర్ఎస్ఏ, సీబీసీఐడీ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఏఈఈ వర్షిణి, ఏఈ రంజిత్‌తో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో ఇప్పటికే 85శాతం పనులు పూర్తిచేశామని, కాంపౌండ్ వాల్, రోడ్డు డివైడర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆయన సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, సాంబశివరావు, వీఎస్‌బీ ప్రభాకర్, రామ్, వంశీ, నాగరాజు, శ్రీకాంత్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్‌నగర్‌లో దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సతీష్‌రావు


అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కొనసాగుతున్న శరన్నవరాత్రి వేడుకలు



ఫతేనగర్ కనకదుర్గ ఆలయంలో గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

హైదర్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్, సాయిచరణ్ కాలనీలో దుర్గామాత మండపాలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని జైమాత ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఫతేనగర్ కనకదుర్గ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు


ఓల్డుబోయినపల్లిలో టీపీసీసీ సెక్రెటరీ దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు


కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ పగుడాల శిరీష


మూసాపేటలో మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడిలో మర్చిపోకుండా ఏడాదికి ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య మహిళ-శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆరోగ్యం విషయంలో పేద, ధనిక అన్న తేడా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ కుటుంబ బాధ్యతల కంటే ముందు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా జీవించవచ్చన్నారు. వాకింగ్, యోగాతో పాటు అవసరం అయితే క్రీడల్లో పాల్గొంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ డా. మమత, గైనకాలజిస్ట్ డా.మాధవి, స్థానికులు స్వప్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట పీహెచ్‌సీలో..

కూకట్‌పల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మూసాపేట వైద్యాధికారి డాక్టర్ సంధ్య అన్నారు. మూసాపేట పీహెచ్‌సీలో స్వస్థ్ నారీ-స్వశక్తి పరివార్‌లో భాగంగా మహిళలకు వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించారు. సుమారు 70 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళల కోసం ఇప్పటికే గైనకాలజిస్ట్, డెంటిస్టులు పరీక్షలు చేశారని, గురువారం చర్మవ్యాధుల నిపుణులు అందుబాటులో ఉంటారని ఆమె పేర్కొన్నారు.

రోడ్లపై పార్క్ చేసిన వాహనాలు సీజ్


రోడ్లపై పార్కు చేసిన వాహనాలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో హాస్టళ్ల ముందు రోడ్లపై పార్కు చేసిన వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేయడంతో భారీగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్ విశ్వనాథ్ దంపతులు హాస్టల్ నిర్వాహకులపై ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు హాస్టళ్ల ముందు రోడ్లపై పార్కు చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించారు. కేపీహెచ్‌బీ సీఐ మాట్లాడుతూ.. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ లేకుండా హాస్టళ్లకు ఇచ్చే భవనాల యాజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. కొంతమంది హాస్టల్ నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, రెసిడెన్షియల్ కాలనీల్లో రోడ్లపై వెళ్లకుండా రహదారులను మూసివేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మియాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మౌనిక తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కాకరవాయి వెనకుంట తండాకు చెందిన నంద, భద్రమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బానోత్ నగేష్ (35) కొంత కాలం క్రితం ఉపాధి కోసం నగరానికి వచ్చాడు. మియాపూర్ బాలాజీనగర్ కాలనీలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్లంబింగ్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. హాస్టల్ రూంలో నగేష్, ఏసు, బాలసాయితో కలిసి ఉంటున్నారు. మంగళవారం రాత్రి ఏసు, బాలసాయి రూమ్‌కు త్వరగా వచ్చి పడుకున్నారు. వారు పడుకున్నాక నగేష్ రూమ్‌కు వచ్చాడు. బుధవారం ఉదయం 5 గంటల సమయంలో బాత్రూమ్‌కు వెళ్దామని చూడగా లోపల గడియ పెట్టి ఉంది. బాత్‌రూమ్‌లో ఉన్న నగేష్‌ను ఎంత పిలిచినా ఉలుకు పలుకులేదు. దీంతో వారు హాస్టల్ నిర్వాహకులకు సమాచారం అందించారు. హాస్టల్ నిర్వాహకుడు వచ్చి బాత్రూమ్ కిటికీ లోనుంచి చూడగా కిందపడి ఉన్నాడు. డోర్ కట్ చేసి లోపలకు వెళ్లి చూడగా నగేష్ అప్పటికే మృతి చెంది ఉన్నాడు. హాస్టల్ నిర్వాహకులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించారు. నగేష్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 27, వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 28, బజ్జి మిర్చి 35, కాకరకాయ 26, బీరకాయ 35, క్యాబేజీ 19, బీన్స్ 41, క్యారెట్ 41, గోబి పువ్వు 25, దొండకాయ 40, చిక్కుడుకాయ 50, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 115, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

పోటాపోటీగా
కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం


భరత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భిక్షపతి

ఫతేనగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు కార్పొరేటర్ ఎన్నికలను తలపిస్తున్నాయి. ఎన్నికల బరిలో నిలిచిన రెండు ప్యానెళ్ల అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తూ అధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి అభ్యర్థిస్తున్నారు. ఆటో గుర్తుతో కందగట్ల భిక్షపతినేత ప్రచారం చేస్తుంటే, పులి గుర్తుతో పట్లోళ్ల నాగిరెడ్డి బరిలో నిలిచి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నాడు. ఈ నెల 28న వాకర్స్ పార్కులో కాలనీకి చెందిన 660 మంది ఓటర్లు(కాలనీ సభ్యులు) ఓటింగ్ ద్వారా తమ కాలనీ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. కాగా ఎన్నికల అధికారిగా సురేందర్‌గౌడ్ వ్యవహరిస్తున్నారు.


రోడ్డుపై చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

రిషి కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని రిషి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో బుధవారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు జేఎన్టీయూ మెట్రో స్టేషన్, పరిసర కాలనీలలో రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. స్థానికులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రాజశ్రీ, డైరెక్టర్ మాధవీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.అనీషా, ఫిజికల్ డైరెక్టర్ కుమారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



గుంతలతో ఇబ్బందులు


గుంతలకారణంగా ఫతేనగర్ పోచమ్మ ఆలయం వరకు నిలిచిన ట్రాఫిక్

ఫతేనగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ఫ్లైఓవర్‌పై గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫతేనగర్ నుంచి బల్కంపేట వైపు వెళ్లే ఫ్లైఓవర్‌పై రోడ్డు, ఫుట్ పాత్ గుంతలమయంగా మారడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతల కారణంగా బ్రిడ్జిపై వెళ్లే వాహనాలు నెమ్మదించడంతో ఫతేనగర్ పోచమ్మ ఆలయం వరకు ట్రాఫిక్ నిలిచిపోతోంది. దీంతో ఉదయం ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపార నిమిత్తం వెళ్లే వారికి ట్రాఫిక్‌లోనే సమయం వృథా అవుతోంది. ట్రాఫిక్‌ను గాడిన పెట్టేందుకు బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు ఎంత ప్రయాస పడినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రోడ్డుపై చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

రిషి కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని రిషి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో బుధవారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు జేఎన్టీయూ మెట్రో స్టేషన్, పరిసర కాలనీలలో రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. స్థానికులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రాజశ్రీ, డైరెక్టర్ మాధవీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.అనీషా, ఫిజికల్ డెరెక్టర్ కుమారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



రాయదుర్గం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మెడికల్ షాపునకు వెళ్లి వస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ భాగ్యలక్ష్మి కాలనీలో నివాసం ఉండే కె.భరత్‌కుమార్ తండ్రి కె.మూర్తి(52) ఈ నెల 19న మధ్యాహ్నం 3.30గంటల సమయంలో మెడికల్ షాపునకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. నాలుగు రోజులుగా కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో అతని కుమారుడు భరత్‌కుమార్ మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గత కొంతకాలంగా మూర్తి మానసిక సమస్యతో ఇబ్బంది పడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

● హాస్టల్ వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన



బానోత్ నగేష్ (ఫైల్)

మియాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మౌనిక తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కాకరవాయి వెనకుంట తండాకు చెందిన నంద, భద్రమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బానోత్ నగేష్ (35) కొంత కాలం క్రితం ఉపాధి కోసం నగరానికి వచ్చాడు. మియాపూర్ బాలాజీనగర్ కాలనీలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్లంబింగ్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. హాస్టల్ రూంలో నగేష్, ఏసు, బాలసాయితో కలిసి ఉంటున్నారు. మంగళవారం రాత్రి ఏసు, బాలసాయి రూమ్‌కు త్వరగా వచ్చి పడుకున్నారు. వారు పడుకున్నాక నగేష్ రూమ్‌కు వచ్చాడు. బుధవారం ఉదయం 5 గంటల సమయంలో బాత్రూమ్‌కు వెళ్దామని చూడగా లోపల గడియ పెట్టి ఉంది. బాత్‌రూమ్‌లో ఉన్న నగేష్‌ను ఎంత పిలిచినా ఉలుకు పలుకులేదు. దీంతో వారు హాస్టల్ నిర్వాహకులకు సమాచారం అందించారు. హాస్టల్ నిర్వాహకుడు వచ్చి బాత్రూమ్ కిటికీ లోనుంచి చూడగా కిందపడి ఉన్నాడు. డోర్ కట్ చేసి లోపలకు వెళ్లి చూడగా నగేష్ అప్పటికే మృతిచెంది ఉన్నాడు. హాస్టల్ నిర్వాహకులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించారు. నగేష్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కుటుంబ సభ్యుల ఆందోళన..

ఆరోగ్యంగా ఉన్న నగేష్ అకస్మాత్తుగా మరణించడం పట్ల మృతుడి కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తూ హాస్టల్ వద్ద ఆందోళన చేపట్టారు. నగేష్ మృతిపై రూమ్‌లో ఉన్న ఏసు, బాలసాయితో పాటు హాస్టల్ నిర్వాహకులపై అనుమానం వ్యక్తం చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతుడి కుటుంబీకులను సముదాయించారు. వారి అనుమానాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

శిల్పారామంలో దసరా ఉత్సవాలు

మాదాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో నవరాత్రి, బతుకమ్మ దసరా సెలబ్రేషన్స్, శారీస్ అఫ్ ఇండియా మేళా నిర్వహిస్తున్నారు. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, కాశ్మీరీ తదితర చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సంగీత సిస్టర్స్ సంగీత కళ, రాజ్యలక్ష్మి బృందం లలిత పాటలు అలరించాయి. కిరణ్మయి బోనాల బృందం 'నవత్మిక' కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో అలరించింది. సంచలన, సమ్మోహన, శృతి, స్వాతి, కృతి, తరుణి, అనన్య, స్తుతికళ్యాణ్, హర్షిత, శరణ్య, సహస్ర, ద్రితి, తన్వి, సరయు తదితరులు నవదుర్గలుగా నర్తించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సందర్శకులతో కలిసి ఆడిపాడారు.



కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ పగుడాల శిరీష

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

కూకట్‌పల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మూసాపేట వైద్యాధికారి డాక్టర్ సంధ్య అన్నారు. మూసాపేట పీహెచ్‌సీలో స్వస్త్ నారీ-స్వశక్తి పరివార్‌లో భాగంగా మహిళలకు వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించారు. సుమారు 70 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళల కోసం ఇప్పటికే గైనకాలజిస్ట్, డెంటిస్ట్‌లు పరీక్షలు చేశారని, గురువారం చర్మవ్యాధుల నిపుణులు అందుబాటులో ఉంటారని ఆమె పేర్కొన్నారు.

కూకట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడిలో మర్చిపోకుండా ఏడాదికి ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య మహిళ-శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆరోగ్యం విషయంలో పేద, ధనిక అన్న తేడా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ కుటుంబ బాధ్యతల కంటే ముందు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా జీవించవచ్చన్నారు. వాకింగ్, యోగాతో పాటు అవసరం అయితే క్రీడల్లో పాల్గొంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

రేషన్ షాపుల్లో మగ్గుతున్న బియ్యం

- ఐదు నెలలుగా రేషన్ దుకాణాల్లోనే పడిఉన్న దొడ్డు బియ్యం బస్తాలు
- వెనక్కు తీసుకోని ప్రభుత్వం
- స్థలాభావంతో ఇబ్బందులు పడుతున్న డీలర్లు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



ఓ రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం

గచ్చిబౌలి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకుంటానని చెప్పి 5నెలలు గడిచినా తీసుకోకపోవడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నామని శేరిలింగంపల్లి మండలం పరిధిలోని డీలర్లు వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు యాదాగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలల క్రితం వరకు రేషన్‌కార్డు దారులకు దొడ్డుబియ్యం సరఫరా చేసింది. ఆ తర్వాత సన్నబియ్యం సరఫరా చేస్తుంది. ఈ క్రమంలో ఏప్రిల్ వరకు రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం సరఫరా చేసిన ప్రభుత్వం ఏప్రిల్‌లో మొదట దొడ్డు బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించింది. ఆ తర్వాత సన్నబియ్యం సరఫరా చేసిన అధికారులు దొడ్డు బియాన్ని తిరిగి తీసుకుంటామన్నారు. అయితే ఇప్పటి వరకు అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో పురుగులు పట్టి పాడైపోతున్నాయి. దీంతో వాటిని కాపాడేందుకు డీలర్లు నానా తంటాలు పడాల్సి వస్తుంది. ఒక్కో డీలర్ వద్ద 50 నుంచి 100 క్వింటాళ్ల వరకు బియ్యం నిల్వవున్నాయి.

స్థలం సరిపోక ఇబ్బందులు

ప్రస్తుతం రేషన్ దుకాణాలు పాత దొడ్డు బియ్యంతో నిండి ఉండటంతో నెలనెలా వచ్చే సన్నబియ్యం కోసం స్థలం లేకపోవడం, అదనంగా మరో దుకాణాన్ని తీసుకోవాల్సి వస్తుందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని కమీషన్లతో షాపులు నిర్వహిస్తున్న తమకు దొడ్డు బియ్యంతో ఒక్కో డీలర్ రూ.2లక్షల నుంచి 2.50లక్షల వరకు నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ముందుగా ప్రకటించిన విధంగా దొడ్డు బియ్యాన్ని వెనక్కు తీసుకోవాలని డీలర్లు కోరుతున్నారు.

ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

దొడ్డు బియ్యం విషయం ప్రభుత్వ పరిధిలో ఉంది. ప్రభుత్వ పాలసీ ప్రకారం నడుస్తున్నాం. ఉన్నతాధికారులు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పైనుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే దొడ్డు బియ్యాన్ని వెనుక్కు తీసుకుంటాం. - పుల్లయ్య, ఏఎస్ఓ, శేరిలింగంపల్లి

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఉపకమిషనర్ ప్రశాంతి, అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని, వేగం పెంచి పూర్తిచేయాలని ఆదేశించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. మాన్‌సూన్ టీంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్ల విస్తరణ పనులు పూర్తిచేస్తే కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. వీధి దీపాల సమస్య రోజురోజుకు పెరుగుతుందని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జోనల్, సర్కిల్ ఏసీపీ, పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



డివైడర్ పనుల్లో వేగం పెంచాలని సూచిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

పనుల్లో నాణ్యత పాటించాలి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ ఎన్ఆర్ఎస్ఏ, నీబీసీఐడీ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఏఈఈ వర్షిణి, ఏఈ రంజిత్‌తో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో ఇప్పటికే 85శాతం పనులు పూర్తిచేశామని, కాంపౌండ్ వాల్, రోడ్డు డివైడర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆయన సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, సాంబశివరావు, వీఎన్‌బీ ప్రభాకర్, రామ్, వంశీ, నాగరాజు, శ్రీకాంత్, అనంతరావు పాల్గొన్నారు.

నా వల్లే నియోజకవర్గ అభివృద్ధి: ఎమ్మెల్యే మాధవరం

బాలానగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆడపడుచులకు పెద్దపీట వేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఉదయం బాలానగర్ డివిజన్ దిల్‌కుష్‌నగర్ బస్తీ దవాఖనాపై ఏర్పాటు చేసిన మహిళా మండలి భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొంత మంది ప్యారాచూట్ నాయకులు వచ్చి అది చేస్తాం ఇది చేస్తామని చెప్పినా నియోజకవర్గ ప్రజలు నమ్మరన్నారు. నియోజకవర్గానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారని, అయినప్పటికీ అభివృదిద్ధ మాత్రం తన వల్లే జరిగిందన్నారు. కార్యక్రమంలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




మహిళా భవనాన్ని ప్రారంభించిన అనంతరం స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



హార్ట్‌ఫుల్ నెస్ ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య తదితరులు

విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఇతర విషయాల్లోనూ మానసిక ఒత్తిడి దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య సూచించారు. మూడు రోజుల పాటు జరిగిన హార్ట్ ఫుల్ నెస్ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రతి రోజూ ధ్యానం చేయాల్సిన అవసరాన్ని విపులంగా వివరించారు. యోగా, వాకింగ్‌పై దృష్టిసారిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.



శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు



అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయి బాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



ఎన్టీఆర్‌నగర్‌లో దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సతీష్‌రావు

ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

చందానగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు దుర్గాదేవికి విశేష పూజలు చేశారు. శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో దుర్గాదేవిని గాయత్రీ దేవి అవతారంలో అలంకరించి కుంకుమార్చన, హోమం చేశారు. అన్నపూర్ణ షిరిడీ సాయిబాబా ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు.



అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ఎన్టీఆర్‌నగర్, సాయిచరణ్ కాలనీలో దుర్గామాత మండపాలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని జైమాత ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అల్లాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం బుధవారం ప్రారంభించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో అల్లాపూర్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరారెడ్డి, జావీదుద్దీన్, వాజిద్, గణేష్, మోహియుద్దీన్, యుగంధర్, రవి, సిరాజ్, గౌస్, మౌలా అలీ, యోగి రాజ్ స్వామి పాల్గొన్నారు.



జేఎన్టీయూలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉద్యోగులు



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం రోడ్డు హనుమాన్ ఆలయం వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



పీపుల్స్ ప్లాజాకు తరలివెళ్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, మహిళలు

వైభవంగా బతుకమ్మ సంబరాలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉద్యోగులకు యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ కిషన్‌కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపస్‌లోని నెహ్రూ విగ్రహం వద్ద బతుకమ్మలతో విద్యార్థినులు, ఉద్యోగులు ఆడిపాడారు. బతుకమ్మ వేడుకలను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సైదానాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఆచార్యులు పర్యవేక్షించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజా వద్ద బుధవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు డివిజన్ బీఆర్ఎస్ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో మహిళలతో మహిళలు వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, హరినాథ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మహిళ



బతుకమ్మతో యువతి


గణేష్‌నగర్‌లో అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

మూడోసారి విజయం బాధ్యతను మరింత పెంచింది: ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి ప్రజలు అందించిన విజయం తనపై మరింత బాధ్యత్ను పెంచిందని, గణేష్‌నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయన బుధవారం ఉప కమిషనర్ నర్సింహ, ఇతర అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. నాలాల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించాలని, రోడ్లను వేయించాలని, డ్రైనేజీ పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచాలని, ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో పాటు పాత విద్యుత్ స్తంభాలను మార్చాలని స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, జలమండలి మేనేజర్ రవి, విద్యుత్ ఏఈ రవీందర్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శరత్‌కుమార్‌గౌడ్, సాయికుమార్, సలహాదారులు వెంకటయ్య, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌గుప్తా, బాలకృష్ణ, కుమారస్వామి, సంజీవరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే అభివృద్ధి..

జీడిమెట్ల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని దేవమ్మబస్తీ, సంజయ్‌పురి కాలనీలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ జగన్‌తో కలిసి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 11 ఏళ్లలో డివిజన్‌లోని పలు బస్తీల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో రుద్ర అశోక్, వెంకటేశ్వర్లు, వేణు యాదవ్, మల్లేష్‌గౌడ్, బ్రహ్మానందం పాల్గొన్నారు.


కార్మికుడికి చెక్కును అందజేస్తున్న రవి తదితరులు

కార్మికుల సంక్షేమమే బీఆర్‌టీయూ ధ్యేయం

షాపూర్‌నగర్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమ, హక్కుల సాధన కోసం బీఆర్‌టీయూ ఎప్పుడూ పని చేస్తోందని, కార్మికుడికి రావాల్సి గ్రాట్యుటీ డబ్బులు అతడికి ఇప్పించడం ఆనందంగా ఉందని బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఇండస్ట్రియల్ ఏరియాలో సిరి ఫార్మా కెమికల్స్ లిమిటెడ్ కంపెనీలో గోపిబాబు అనే కార్మికుడు ఏడేళ్లుగా పని చేస్తూ అనివార్య కారణాల వల్ల ఉద్యోగం మానేశాడన్నారు. అతడికి రావాల్సిన గ్రాట్యుటీ డబ్బులు లక్షా ఐదు వేలును కంపెనీ యాజమాన్యం చెల్లించకపోవడంతో గోపిబాబు తనను కలిశాడని రవి తెలిపారు. ఈ విషయమై తాను పలుమార్లు యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికుడికి రావాల్సిన డబ్బును బుధవారం ఇప్పించామన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడరు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: కూన

షాపూర్‌నగర్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ రూ.2.10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులు కుంచపు లక్ష్మీ, ఎర్రోళ్ల ఈశ్వరమ్మ, బి. మల్లేశ్వరి, ఎం.రవికుమార్‌లకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలు ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

షాపూర్‌నగర్‌లో రెండురోజుల క్రితం విద్యుదాఘాతంతో మృతి చెందిన ఆర్టిజన్ రాంబాబు కుటుంబానికి విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది తమ వంతు చేయూత నందించారు. ఏడీఈ, ఏఈ, సిబ్బంది కలిసి బుధవారం రూ.97 వేల రూపాయలను మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.

-(హైదరాబాద్‌సిటీ, ఆంధ్రజ్యోతి)

మూలమలుపులో మాటువేసిన ముప్పు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ నుంచి వసంత విహార్‌కు వెళ్లే మూల మలుపు వద్ద మ్యాన్‌హోల్ శిథిలావస్థకు చేరింది. ప్రమాద సూచకగా స్థానికులు అక్కడ చెట్టు కొమ్మను నిలబెట్టారు. జలమండలి అధికారుల నిర్లక్ష్యంతోనే మ్యాన్‌హోళ్లు నెలల తరబడి మరమ్మతుకు నోచుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.


వసంత విహార్‌కు వెళ్లే మలుపులో శిథిలమైన మ్యాన్‌హోల్


రాజీవ్‌గాంధీనగర్‌లో ఓ షాపు ముందు నిలిచిపోయిన మురుగు నీరు


సత్యం హైట్స్ ఎదురుగా బజ్జీల దుకాణం ముందు ఇలా..



టీ షాపు వద్ద నిలిచిన మురుగు నీరు

దుర్వాసన భరించాల్సిందేనా!

వ్యర్థ జలాలను రోడ్డుపై పారబోస్తున్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు

- రాజీవ్‌గాంధీనగర్‌లో షాపుల ముందు పారుతున్న మురుగు
- కంపు భరించలేకపోతున్న స్థానికులు
- పట్టించుకోని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

నిజాంపేట , సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, మిర్చీబజ్జీ బండ్లు, చికెన్ షాపుల నిర్వాహకుల నిర్వాకంగా తమకు శాపంగా మారిందని రాజీవ్‌గాంధీనగర్ వాసులు వాపోతున్నారు. బాచుపల్లి గ్రామ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చికెన్ షాపుల నిర్వాహకులు ఉదయం దుకాణాలను తెరిచేటప్పుడు, సాయంత్రం మూసేటప్పుడు తమ షాపుల్లోని వ్యర్థ జలాలను రోడ్డుపై యథేచ్ఛగా పారబోస్తున్నారు. దీనికి తోడు ఒక్కోసారి ఆయా షాపులతో పాటు ఇళ్ల ముందు ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ల నుంచి మురుగు లీకై రోడ్డుపై పారుతోంది. దీంతో ఎగసి వస్తున్న దుర్వాసనతో స్థానికులు ముక్కు మూసుకొని రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అంతేకాకుండా ఆ ప్రాంతంలోని హోటల్ వద్ద టీ తాగాలన్నా, షాపుల్లో ఏమైనా వస్తువులు కొనాలనుకున్నా మురుగు కంపు భరించాల్సిందేనా అని స్థానికులు వాపోతున్నారు. తమ కళ్ల ముందే వ్యర్థ జలాలను రోడ్డుపై పార పోస్తున్నా.. షాపుల వారు గొడవకు వస్తారనే భయంతో ఎవ్వరూ ఇదేం పని అని వారిని ప్రశ్నించలేకపోతున్నారు. అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం లేదు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఒక్కసారి ఇటువైపు దృష్టి సారించి హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు తమ షాపుల ముందే రోడ్డుపై వ్యర్థ జలాలు పారబోయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


రాజీవ్‌గాంధీనగర్‌లోని ఓ చికెన్ షాపు ముందు ఇలా..

ధనలక్ష్మిగా కట్టమైసమ్మ

- వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలోని అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేశారు. పేట్‌బషీరాబాద్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిగా, శ్రీదుర్గా ఎస్టేట్‌లోని దుర్గా వినాయక వేంకటేశ్వరాలయంలోని అమ్మవారు మీనాక్షి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇలా ఉండగా, మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారికి భక్తులు అర్చనలు, హోమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.


పేట్‌బషీరాబాద్‌లో ధనలక్ష్మిగా దర్శనమిస్తున్న అమ్మవారు


గాజులరామారం శ్రీరాంనగర్-బీలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్, దుర్గాదేవి యువజన సంఘం సభ్యులు రఘురెడ్డి, మధుసూదన్, దేవరాజ్, బాలకృష్ణ తదితరులు


కుత్బుల్లాపూర్‌లోని వేణుగోపాలస్వామి గుడిలో పూజల్లో పాల్గొన్న మహిళలు


పండుగలను నిర్వహణపై సమావేశమైన నిజాంపేట గ్రామపెద్దలు

29న సద్దుల బతుకమ్మ

- నిజాంపేట గ్రామపెద్దల నిర్ణయం

నిజాంపేట , సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): నిజాంపేట గ్రామంలోని దుర్గామాత ఆలయంలో కుమారి దేవి చండీహోమం కొనసాగుతోంది. బుధవారం జరిగిన హోమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పెద్దలు కొలన్ నర్సింహారెడ్డి, భద్రారెడ్డి. రాజమోహన్‌రెడ్డి, ఆలయ పూజారి రామ్ పంతులు సమక్షంలో రానున్న పండుగల విషయంపై చర్చలు జరిపారు. సోమవారం 29న సద్దుల బతుకమ్మ, అక్టోబరు 2న గురువారం దసరా పండుగ జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి వెంకటేష్, మంగళి ఎల్లయ్య, వడ్ల చారి, బక్క దుర్గయ్య, యాదయ్యభైండ్ల నగేష్, బేగరి మహిపాల్, సత్యనారాయణ, చాకలి రాజు, బక్క రాజు, సత్తెయ్య, సదానంద్‌తదితరులు పాల్గొన్నారు.


తాగునీరు లీకవుతున్న మ్యాన్‌హోల్

తాగునీటి వృథాను అరికట్టాలి

షాపూర్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): తాగునీటి లీకేజీలను అరికట్టాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం ప్రధాన రహదారిలో గల ఖాజా పాన్‌షాప్ ముందు రోడ్డుపై ఉన్న తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ మ్యాన్‌హోల్ వద్ద లీకై ప్రజలకు అందాల్సిన తాగునీరు రోడ్డుపై పారుతోంది. మ్యాన్‌హోళ్ల వద్ద జలమండలి అధికారులు, సిబ్బంది ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా ఫలితం ఉండటంలేదు. బాగు చేసిన కొద్ది రోజులకే మళ్లీ నీరు లీకేజీ అవుతోంది. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి ఖాజా పాన్‌షాప్ వద్ద తాగునీటి మ్యాన్‌హోల్‌కు శాశ్వత మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసులు

అల్వాల్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కుత్బుల్లాపూర్ విలేజ్ నుంచి సుచిత్ర చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారుల ఆక్రమణలను, రోడ్డుపై అక్రమ పార్కింగ్ చేసిన వాహనాలను పోలీసులు తీసి వేయించారు. కొన్ని వాహనాలను వ్యాన్‌లో అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారికి, వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేసిన వారికి ట్రాఫిక్ సీఐలు దామోదర్, శంకరయ్య చలాన్లు వేశారు. కాగా, సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వరకు ట్రాఫిక్ సమస్య కారణంగా సాయంత్రం వేళలో 10 నిమిషాల ప్రయాణానికి అర గంట పడుతోందని ప్రయాణీలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్‌కు సమస్యకు చెక్కు పెట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి వాహనదారులు కోరుతున్నారు.

ఉరేసుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలవన్మరణం

నిజాంపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో మానసికంగా కృంగిపోయిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాచుపల్లి పోలీసులు తెలిపిన ప్రకారం.. ప్రకాశంజిల్లా, మార్కాపురానికి చెందిన తోట శ్రావణ్ (32) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ రాజీవ్‌గాంధీనగర్‌లోని గ్రీన్‌వ్యూ టవర్స్‌లోని పూజితా ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్నాడు. ఆరు నెలల క్రితం భార్యాభర్తల మధ్య గొడవల జరగడంతో విడిపోయి ఉంటున్నారు. దీంతో మానసికంగా కృంగిపోతున్న శ్రవణ్.. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలో తీవ్ర మనోవేదనకు గురైన అతను బుధవారం ఉదయం 11 గంటలకు ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.


శ్రావణ్ (ఫైల్)


మహిళా గ్రూప్ సభ్యులకు మొక్కలు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

దుండిగల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో బుధవారం కమిషనర్ వేంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణల్లో పెంచుకొనే మొక్కలను మహిళా గ్రూప్ సభ్యులకు కమిషనర్ అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో తప్పనిసరిగా మొక్కలను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాద్విక్, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


నవోదయనగర్‌లోని రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక, కంకర


అంబేద్కర్‌నగర్‌లోని రోడ్డుపై..

రోడ్లపై ఇసుక, కంకరతో ప్రమాదాలు

- పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షం కారణంగా ఏర్పడ్డ వరదతో ఇసుక, కంకర కొట్టుకువచ్చి కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నవోదయనగర్, అంబేద్కర్‌నగర్‌ల్లోని అంతర్గత రహదారులపై పేరుకుపోయింది. ఇసుక వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారని, ఈ సమస్య రాత్రి సమయంలో ఎక్కువగా ఉందని స్థానికులు చెప్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని పలువురు ఆ రోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన ఇసుక, కంకరను తొలగించి ప్రమాదాల నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.


చీరలు పంపిణీ చేసిన వాసవిక్లబ్ గవర్నర్ ప్రదీప్, క్లబ్ అధ్యక్షురాలు సామ్రాజ్యలక్ష్మి

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు చీరల పంపిణీ

నిజాంపేట , సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ వాసవి క్లబ్, అనితా ఆనందగిరి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు, హరితహారం కార్మికులకు దసరా, దీపావళి పండుగల సందర్భంగా బుధవారం చీరలు పంపిణీ చేశారు. వాసవిక్లబ్ గవర్నర్ ఇరుకుల ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు చీరలు అందజేశారు. క్లబ్ తరఫున స్థానిక పేద మహిళలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని క్లబ్ అధ్యక్షురాలు నల్లమల్ల సామ్రాజ్య లక్ష్మి అన్నారు. క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ రత్న, కోశాధికారి మన్యం పద్మ, మాధవి, సంగీత, ఇందుమతి, సత్యం, శ్రీరంగం, మహిళా కార్మికులు పాల్గొన్నారు.